DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం , ఫిబ్రవరి 12, 2026

## ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- ప్రపంచంలోనే మేటి నగరాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు
- 2047 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యం
- మధిర లో ఓటు వేసిన అనంతరం మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



7

# మెగా దగా

మెట్రాలజీ అధికారులు కాటాలకు వేస్తున్నా సీలు.. ఆగని వ్యాపారుల ఆగడాలు

ఏజెన్సీలో నాన్వెజ్ వ్యాపారులు.. అమాయకులకు పెడుతున్నారు కుచ్చు టోపీలు.

రహదారులపై ఒకవైపు లారీల విధ్వంసం మరోవైపు నాన్వెజ్ దుకాణాల రాద్ధాంతం

పట్టణాలకే పరిమితమైన తూనికల శాఖ తనిఖీలు.. గ్రామాలపై కొరవడిన పర్యవేక్షణలు

విక్రయించే మాంసంలో నాణ్యత శూన్యం.. ధరలు మాత్రం ప్రియం

రిఫ్రిజిరేటర్స్ లో మిగిలిపోయిన మాంసం తి(కొ)న్నవాడికి తప్పదు అతిసారం..

ధనికులుగా మారుతున్న వ్యాపారులు.. అనారోగ్యం పాలవుతున్న మాంస ప్రియులు

డిజిటల్ కాటాలతో ఫ్రాడ్.. ప్రజలను చేస్తున్నారు మ్యాడ్

బోర్డులపై మాత్రం సరసమైన ధరలు.. కొన్న తర్వాత పైసాతో సహా వసూల్

కోళ్ల వ్యర్థాలతో జల కాలుష్యం.. నదీ జలాలు అపరిశుభ్రం

2




## అధికారుల నిర్లక్ష్యానికి ఒక ప్రాణం బలి

రహదారిపై 'మృత్యు' గుంత..

లారీ కింద పడి మహిళ దుర్మరణం

లక్ష్మీనగరంములకపాడు జంక్షన్ వద్ద ప్రమాదం

బైక్‌పై నుంచి జారి పడగానే మహిళపైకి దూసుకెళ్లిన సిమెంట్ లారీ

గొల్లగూడెం గ్రామంలో తీరని విషాదం

అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

5





5

## ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్

# మెగా దగా



- మెట్రాలజీ అధికారులు కాటాలకు వేస్తున్నా సీలు.. ఆగని వ్యాపారుల ఆగడాలు
- ఏజెన్సీలో నాన్వెజ్ వ్యాపారులు.. అమాయకులకు పెడుతున్నారు కుచ్చు టోపీలు.
- రహదారులపై ఒకవైపు లారీల విధ్వంసం మరోవైపు నాన్వెజ్ దుకాణాల రాద్ధాంతం
- పట్టణాలకే పరిమితమైన తూనికల శాఖ తనిఖీలు.. గ్రామాలపై కొరవడిన పర్యవేక్షణలు
- విక్రయించే మాంసంలో నాణ్యత శూన్యం.. ధరలు మాత్రం ప్రియం
- రిఫ్రిజిరేటర్స్ లో మిగిలిపోయిన మాంసం తి(కొ)న్నవాడికి తప్పదు అతిసారం..
- ధనికులుగా మారుతున్న వ్యాపారులు.. అనారోగ్యం పాలవుతున్న మాంస ప్రియులు
- డిజిటల్ కాటాలతో ఫ్రాడ్.. ప్రజలను చేస్తున్నారు మ్యాడ్
- బోర్డులపై మాత్రం సరసమైన ధరలు.. కొన్న తర్వాత పైసాతో సహా వసూల్
- కోళ్ల వ్యర్థాలతో జల కాలుష్యం.. నదీ జలాలు అపరిశుభ్రం

**చర్ల, ఫిబ్రవరి 10 (డిడి 9 వార్త)**

ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక ధరలు వడ్డిస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారు మాంస వ్యాపారాలు. కొంతమంది వ్యాపారులు చర్ల మండలాన్ని కేంద్రంగా చేసుకొని గిరిజనులను మోసం చేస్తూ అక్రమ దందాలు నిర్వహిస్తూ ధనార్జనే ధ్యేయంగా పేద ప్రజలను మోసం చేస్తూ లక్షలు గడిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు రోజంతా కష్టపడి సంపాదించిన ఆదాయంలో కొంతభాగం మాంసం కొనడానికి ఖర్చు చేస్తారు. దీనితోపాటు మద్యం సేవించి మాంసం తినే వారి సంఖ్య కూడా అధికమే. కోడి మాంసం (చికెన్) అందరికీ అందుబాటు ధరలో ఉంటుంది కనుక పేద, మధ్యతరగతి ప్రజలు చికెన్ తి(కొ)నడానికే మొగ్గుచూపుతారు. ప్రధానంగా తెలంగాణలోని అన్ని ప్రాంతాలలో ఈ విధమైన అలవాట్లు కనపడడం సర్వసాధారణం. ఈ నేపథ్యంలో మాంస వ్యాపారులు దొరికిందే సందని అధిక రేట్లు వసూలు చేయడం, తక్కువ బరువుతో మోసం చేయడం వంటి వాటికి పాల్పడడం షరా మామూలైపోయింది. చర్ల మండలంలో ఉన్న అన్ని



గ్రామాల్లో నివసించే అధిక సంఖ్యాకులు ఆదివాసీలే వారి అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకుని వారికి మాంసాన్ని అధిక ధరలకు విక్రయించడం, తూకంలో బరువు తక్కువగా వచ్చేలా చేస్తు మాంసం దుకాణదారులు ఏజెన్సీ ప్రజలను ఏమార్చి ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యంగా శుభ, అశుభ కార్యక్రమాలలో అధిక శాతం ప్రజలు నాన్వెజ్ కే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుంటారు. ఈ క్రమంలో అధిక మొత్తంలో మాంసాన్ని ఆర్డర్ ఇవ్వడం ఇదే అదునుగా భావించి మాంస వ్యాపారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మాంసం బరువు తగ్గేలా అక్రమ తూకాలతో డిజిటల్ మెషిన్లలో దొంగ నంబర్లు చూపించి మోసం చేస్తూ పేదవారిని అడ్డంగా దోచుకుంటూ, ఘరానా మోసాలకు తెరతీస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు ఒక మార్కెట్ ధర చెప్పి వారికి అనుకూలమైన ధరలకు నిర్ణయించి ఇష్టానుసారంగా మాంసాన్ని విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తూ వినియోగదారుల పై ఆర్థిక భారాన్ని వేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో ధరల గురించి ఎవరైనా ప్రశ్నిస్తే అంతా నా ఇష్టం ఇష్టమైతే కొను లేకపోతే లేదు అని దురుసుగా మాట్లాడుతూ వినియోగదారులను చులకన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అత్యాశ వ్యాపారులు ఏకంగా ఈరోజు అమ్మగా మిగిలిన మాంసాన్ని రిఫ్రిజిరేటర్ లలో ఉంచి మరుసటి రోజు ఆ మాంసాన్ని అమాయక ప్రజలకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నానుడిని మార్చి 'ఆదాయమే మా ధ్యేయం' అనే రీతిలో వ్యవహరిస్తున్నారని చమత్కరిస్తున్నారు. అధిక లాభాలు ఆర్జించడానికి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఎలక్ట్రానిక్ కాటాల ట్యాంపరింగ్ కు పాల్పడుతూ డిజిటల్ మెషిన్ల కింద అయస్కాంతం పెట్టడం, సెట్టింగ్స్ మార్చడం ద్వారా తక్కువ చికెన్ వేసినా కూడా ఎక్కువ బరువును చూపించేలా, అలాగే నీటిలో మాంసాన్ని ముంచి తూకం వేయడం వలన ఎక్కువ బరువు వచ్చేలా చేయడం ఈ విధంగా వ్యాపారులు లాభాలు అర్జిస్తూ దొంగ తూకాలతో ప్రజలను మోసం చేస్తు వారిని మరింత పేదరికంలోకి నెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్స్, హోటల్స్ కు పంపించే విషయంలో అధికారులతో, హోటల్ యాజమాన్యంతో కుమ్మక్కై తక్కువ ధర అని చెప్పి నాణ్యతలేని అపరిశుభ్రమైన, రోగాలు సోకిన కోళ్లను, చచ్చిపోయిన కోళ్లను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు తాజా అధ్యయనాల ప్రకారం తాజాగా లేని మాంసం, అపరిశుభ్రత కలిగిన, చెడిపోయిన మాంసాన్ని తీసుకోవడం వలన ఆహారం కలుషితమై అతిసారం, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయని దీనికి కారణం సాల్మొనెల్లా అనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా అని అది ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఇది తీవ్రమైతే డిహైడ్రేషన్, కిడ్నీ సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా కోళ్ల వ్యర్థాలను చెరువుల్లోనూ, నది ఒడ్డున పారవేయడం వలన నదీ జలాలు అపరిశుభ్రంగా మారడం మూలంగా కలుషితమై దుర్గంధం వెదజల్లుతున్నాయని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులన్నీ నాన్వెజ్ దుకాణాలతో రోడ్లకు ఇరువైపులా విస్తరించి వ్యాపారాలు నిర్వహించడం వలన సాధారణ ప్రజలకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, ఆదివారం అయితే చాలు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొన్నదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెట్టుకొకటి పుట్టకొకటిగా ఉన్న మాంసం దుకాణాలను ఒకే తాటిపైకి తీసుకొని వచ్చేలా ప్రయత్నించాలని జనావాసాల మధ్యలో, దేవాలయాలకు సమీపంలో, ప్రధాన రహదారులకు ఇరువైపులా ఏర్పాటుచేసిన మాంసం, చేపల దుకాణాలను తొలగించి ఒకే ప్రదేశంలో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమీకృత నాన్వెజ్ మార్కెట్ ఏర్పాటుకు కృషి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు. ఈ మేరకు అక్రమంగా మాంసం విక్రయాలను యథేచ్ఛగా నిర్వహిస్తు, నిబంధనలను ఉల్లంఘిస్తు ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టానికి గురిచేస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధిక ధరలపై, అక్రమ తూకాలపై కొరడా ఝులిపించాలని ప్రజలు తూనికల శాఖ అధికారులను కోరుకుంటున్నారు. ఈ క్రమంలో లీగల్ మెట్రాలజీ విభాగం, ఫుడ్ సేఫ్టీ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ‘కోటి తలంబ్రాలు’ గోటితో ప్రారంభం

**మంథని, ఫిబ్రవరి 11 (డిడి 9 వార్త):**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శివాలయంలో బుధవారం ‘కోటి తలంబ్రాలు’ కార్యక్రమాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. భద్రాచలంలో నిర్వహించే శ్రీరామనవమి తలంబ్రాల మహోత్సవం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ భక్త రామదాసు భక్తమండలి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా చల్వాయి గ్రామం నుండి వరి ధాన్యాన్ని చిన్న ప్యాకెట్లలో కమాన్‌పూర్‌కు తీసుకువచ్చారు. అనంతరం శివాలయంలో మహిళలు రామనామ స్మరణతో గోటితో వడ్ల గింజలను తీసి బియ్యంగా మార్చారు. ఈ విధంగా సిద్ధం చేసిన బియ్యాన్ని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో తలంబ్రాలుగా వినియోగించనున్నారు.ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి, లావణ్య, మట్ట



శారద, విజయ, కోలేటి కవిత, సునీత, జ్యోతి, రమ తదితరులు పాల్గొన్నారు. భక్తి భావంతో సాగిన ఈ కార్యక్రమం మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

# రామయ్యను దర్శించుకున్న సినీ రచయిత విజయేంద్రప్రసాద్

**భద్రాచలంఫిబ్రవరి 11 సీసీ9 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ బుధవారం ఉదయం సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి విచ్చేసిన విజయేంద్ర ప్రసాద్ కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ముందుగా స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తదుపరి లక్ష్మీ తాయారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు.

అనంతరం ఆలయ అర్చకులు




ఆలయం విశిష్టత గురించి తెలియజేశారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తండ్రి కావడంతో ఆలయానికి విచ్చేసిన భక్తులు. భద్రాద్రి వాసులు సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# ది బెస్ట్ గౌట్ స్కూల్...

- ఆ టీచర్లు నిబద్ధతకు నిలువుటద్దం
- బెస్ట్ ప్రాక్టీసింగ్ స్కూల్ గా జిల్లాస్థాయిలో ఎంపిక
- సి సి ఆర్ టి ఢిల్లీలో శిక్షణ పొందిన టీచర్లు
- సొంత ఖర్చులతో ట్యూషన్ టీచర్ నియామకం
- సాయంత్రం 4 నుండి 6:30 వరకు విద్యార్థులకు ట్యూషన్ క్లాసులు
- మౌలిక వసతుల కల్పనలో పర్ఫెక్ట్
- 20 మంది విద్యార్థులకు గురుకులం సీట్లు
- రికార్డులు, వసతులు ఫుల్ టిఎల్ ఎం తో విద్య బోధన
- విద్యార్థులకు డెస్క్ బెంచీలు, ప్రొజెక్టర్, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు
- డిజిటల్ తరగతుల బోధనతో విద్యార్థుల్లో విజ్ఞానం నింపుతున్న టీచర్లు
- ప్రభుత్వ పాఠశాలలకు మోడల్ గా నిలుస్తున్న మాన్సింగ్ తండా స్కూల్
- సంతృప్తి వ్యక్తం చేసి, టీచర్లను అభినందించిన జిల్లా ప్యానల్ టీం బృందం

**డీ డీ 9 వార్త, ములుగు**

బ్యూరో : ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంటే సమాజంలో నెలకొన్న చులకన భావాన్ని ఆ ఉపాధ్యాయులు తమ సమిష్టి కృషితో తొలగిస్తున్నారు. 2022వ సంవత్సరంలో బదిలీపై వచ్చిన ఆ ఇద్దరు టీచర్ల కృషి ఫలితంగా నేడు పాఠశాల ఎంతో సమర్థవంతంగా నిర్వహించబడుతుంది. ఇద్దరు మహిళా టీచర్లు అయినప్పటికీ, ఇందులో తక్కువ కాదని విధంగా పట్టుదలతో విద్యార్థులు నమోదు చేసుకుని వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఢిల్లీ సిసిఆర్టిలో శిక్షణ పొందిన ఆ ఉపాధ్యాయులు, శిక్షణ అనుభవాలను తరగతి గదిలో అమలు చేస్తూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు. మాన్సింగ్ తండా పాఠశాలలో వారు చేసిన సేవలకు గాను ప్రభుత్వము బెస్ట్ ప్రాక్టీసింగ్ స్కూల్ గా జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరిగింది.

**జిల్లా ప్యానల్ టీం బృందం పరిశీలన, అభినందన**

ములుగు జిల్లా పానల్ టీం బృందం పరిశీలనలో పలు అంశాలు వెల్లడయ్యాయి. ఉపాధ్యాయుల కృషిని ప్యానల్ టీం బృందము, గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించే దిశగా కృషి చేస్తున్న మాన్సింగ్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం. ములుగు జిల్లా ప్యానెల్ టీం బృందం, గ్రామస్తుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు డిడి 9 వార్త దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురిస్తున్నాం. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని మాన్సింగ్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జిల్లాలోనే మోడల్ స్కూల్ గా నిలుస్తుంది. పాఠశాలలో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయుల కృషి అభినందించక తప్పదు.

పాఠశాలలో నూటికి నూరు శాతం ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఎల్ ఎస్ విద్యా బోధన అమలు జరగడం, రికార్డులన్నీ సరిగా ఉండడం, వసతుల కల్పనలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనపరచడంతో ప్యానెల్ టీం బృందం వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

మాన్సింగ్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకప్పుడు కేవలం 15 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. జీవో నెంబర్ 317, 2022 వ సంవత్సరంలో పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా స్వప్న, మరో టీచర్ కృష్ణకుమారి నియమించబడ్డారు. ఆ ఇద్దరు టీచర్లు ఆ పాఠశాలలో నియామకం జరగడం గ్రామస్తుల అదృష్టంగా భావించవచ్చు.

ఆ ఇద్దరూ ఉపాధ్యాయుల కృషే 45



* మంది విద్యార్థులు *

ఎంతో నిబద్ధత, అంకితభావం కలిగిన ఆ ఇద్దరు టీచర్ల సంకల్పంతో పాఠశాలలో 45 మంది విద్యార్థులు నమోదు కావడం జరిగింది. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన చేపట్టడం, గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టి విద్యార్థులు తల్లిదండ్రులను మోటివేట్ చేసి పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో నమోదు చేసుకున్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తరగతిల నిర్వహణ చేపడుతూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందిస్తున్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను సైతం వారు కల్పించడం జరిగింది.

**ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఎల్ ఎస్ అమలు**

పాఠశాల వాతావరణాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతూ, విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ ఎల్ ఎస్ వంటి ప్రత్యేక కార్యక్రమాలను పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.

**లో కాస్ట్ నో కాస్ట్ టిఎల్ఎం**

తరగతి గదిలో విద్యార్థులకు బోధన చేసే సమయంలో లో కాస్ట్ లో కాస్ట్ తో టి ఎల్ ఎం మెటీరియల్ తయారు చేసుకుని విద్యార్థులకు

**ఆసక్తికరంగా బోధన చేపడుతున్నారు.**

దాతల సహకారంతో ప్రొజెక్టర్, ఫర్నిచర్, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు మాన్సింగ్ తండా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని గమనించిన గ్రామానికి చెందిన కొంతమంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకారం అందించారు. గ్రామానికి చెందిన ప్రముఖ సాఫ్ట్వేర్ సూర్య నాయక్, ఏర్పోర్ట్ మేనేజర్ గా పని చేస్తున్న రవీందర్ నాయక్ లు రూపాయిలు 40 వేలు విరాళంగా ఇచ్చి ప్రొజెక్టర్ను పాఠశాలకు అందజేయడం జరిగింది. భూపతిరెడ్డి, సంపత్ రావు లు రూపాయలు 12,500 తో పాఠశాలకు ఫర్నిచర్ అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన బానోతు బాలాజీ, ప్రభాకర్ రెడ్డి వాటర్ ప్యూరిఫైయర్ ను పాఠశాలకు విరాళంగా ఇవ్వడం జరిగింది.

**ఆకర్షణీయంగా తరగతి గదులు**

మాన్సింగ్ తండా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాల తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠశాల తరగతి గోడలపై రంగులు అద్ది, తెలుగు వర్ణమాలను, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ ని రాయించారు. అలాగే విద్యార్థులకు బోధించేందుకుగాను టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్సు తయారు చేసి ప్రదర్శించారు. సొంత ఖర్చులతో ట్యూషన్ టీచర్ నియామకం మాన్సింగ్ తండా పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు టీచర్లు తమ సొంత ఖర్చులతో విద్యార్థుల కోసం ఒక ట్యూషన్ టీచర్ ని నియమించారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత విద్యార్థులు ఇంటికి వెళ్లి తిరిగి ట్యూషన్ క్లాసులకి హాజరవుతారు. గ్రామానికి చెందిన ఒక టీచర్కు నెలసరి వేతనం చెల్లించి ప్రతిరోజు సాయంకాలం 4:30 నుండి 6:30 వరకు ట్యూషన్ క్లాసులు నిర్వహిస్తున్నారు.

**బెస్ట్ ప్రాక్టీసింగ్ స్కూల్ గా జిల్లాస్థాయిలో ఎంపిక**

మాన్సింగ్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పనితీరును, పాఠశాల నిర్వహణను గుర్తించిన విద్యాశాఖ ఆ పాఠశాలను బెస్ట్ ప్రాక్టీసింగ్ స్కూలుగా ఎంపిక చేయడం జరిగింది. అలాగే ఎస్ఎస్ఆర్ వి సర్వేలో జిల్లా స్థాయిలో బెస్ట్ స్కూలుగా ఎంపిక








## నిరుపేద కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్ చేయూత

- బియ్యం నగదు అందజేత
- విలేజ్ హెల్పింగ్ హాండ్స్ టీం పరామర్శ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో చేన్న వరలక్ష్మి అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామంలో నివసిస్తున్నటువంటి ఏకైక నాయి బ్రాహ్మణ నిరుపేద కుటుంబం వారికి అండగా తోడుగా గ్రామస్తులు అందరం మేము ఉన్నాం అని మనోధర్యం తెలపడానికి ఈరోజు వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం, సరుకులు, 13,701/ రూపాయలు విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర ్కామా అశోక్ ఆధ్వర్యంలో సర్పంచ్ సభావత్ ఇస్రా, ఉప సర్పంచ్ సరితా బీద్దురాజ్, వార్డు సభ్యులు గుగులోతు చంద్రు, ఆగే రాజు, నర్రావుల సంపత్, బానోత్ సునీత అరుణ్, కామ ప్రవళిక మరియు నిఘా ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బుద్దే రాజు, తీన్మార్ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోలి దేవేందర్, గ్రామ పెద్దలు, యువత, విలేజ్ హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యులు దూరిశెట్టి విజయ్, కాసు రాజు, పృధ్విరాజ్, రాజ్ కుమార్, శ్రీను కలసి అందరికి సమక్షంలో అందజేయడం జరిగింది.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి సహాయం అందించిన ఇంచెంచెర్వుపల్లి గ్రామ ప్రజలకు విలేజ్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.




## తామే టీఎస్ 541 సీడ్ రైతు ప్రదర్శన

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కాసిందో పేట గ్రామంలోని గుంజపుడుగు విజేందర్ మిరప పంట చేను తాయే టిఎస్ 541 కంపెనీ ప్రతినిధి బృందం శ్రీధర్ ఆధ్వర్యంలో రైతులు సందర్శించడం జరిగింది. రైతు గుంజపొడుగు విజేందర్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి శ్రీధర్ మాట్లాడుతూ రైతులు మేలైన విత్తనాలను ఎంచుకుంటే అధిక దిగుబడులు వచ్చి అభివృద్ధి చెందుతారు ఆర్థికంగా దేశం బలోపేతం అవుతుందన్నారు. కావుకాయే టీఎస్ 541 మిరప పంట వింతనాలను ఎంచుకొని అధిక దిగుబడులు తీసుకువచ్చి అభివృద్ధి చెందాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ మిరప పంట సందర్శన కార్యక్రమంలో అరుణోదయ ఫర్టిలైజర్ యజమాని బాల మోహన్ రెడ్డి. రైతులు సేవాలా సంపత్, దుగ్యాల దేవేందర్రావు, వేలూరు మహేందర్ రెడ్డి, సుధాకర్ రావు సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు.



# జనగామ అమ్మ క్యాంటీన్

**జనగామ ఫిబ్రవరి11(డిడి9) వార్త**

ఈరోజు తౌటం శ్రీలత నర్సింహులుగారి పెళ్లి రోజు సందర్భంగా జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మాతృమూర్తులకు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు జరుపుకున్నారు *ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న తౌటం శ్రీలత నర్సింహులుగారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన అమ్మ ఫౌండేషన్ టీం జనగామ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, ఎండి అఫ్రోజు బోట్ల సాయి, మచ్చ సాయి, కొయ్యడ విశ్వ,, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**పాలకుర్తి ఫిబ్రవరి 11(డిడి 9 వార్త)**



పాలకుర్తి నియోజకవర్గంలోనీ తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో 16 వార్డులో స్కూటీపై వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అనంతరం స్కూటీ మీద రైడ్ చేస్తూ ఐదు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించి ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనది ఓటు వేయడం మన హక్కు అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు

## పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఫ్రీ విల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొడిశాల వినయ్

**పాలకుర్తి ఫిబ్రవరి 11(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని చెన్నూరు, తొర్రూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి అని ఫ్రీ విల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 57 పరీక్ష ప్యాడ్లను మరియు పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ సేవ చేయడంలోనే సంతృప్తి ఉందన్నారు విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫ్రీ విల్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు కొడిశాల వినయ్, ఫౌండేషన్ చైర్ పర్సన్ కొడిశాల మానస, అడ్వైజర్ కొడిశాల బాబు, ప్రధాన కార్యదర్శి కొడిశాల పవన్ కళ్యాణ్, డీలర్ శోభారాణి, కోశాధికారి అలువాల నవీన్, పిడి అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు




# ములుగు లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

- **బ్యాలెట్ బాక్స్ లకు భద్రతగా సాయుధ బలగాలు**
- **స్ట్రాంగ్ రూమ్ భద్రతను స్వయంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కేకన్ సుధీర్ రామనాథ్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎస్పీ గారు స్వయంగా ములుగు పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను భౌతికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడానికి రూట్ మొబైల్ పార్టీలు మరియు ఆర్మ్డ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.



స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలో ముఖ్య ప్రాంతాల్లో సాయుధ గార్డులు, రూఫ్‌టాప్ ఆర్మ్డ్ పార్టీలు నియమించి 24 గంటల ఓట్ల లెక్కింపు వరకు పహారా ఏర్పాటు చేశారు.

ఈ సమగ్ర భద్రతా చర్యల ఫలితంగా ములుగు మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో పూర్తయ్యాయి.

# అనుమతులు లేకుండా గ్రామపంచాయతీ నర్సరీలో చెట్ల నరికివేత

- **గత కొన్ని ఏళ్లుగా నర్సరీలో చెట్ల క్రింద సేదతీరుతున్న కూలీలు**
- **సర్పంచ్ భర్త తొలగించడం పట్ల పలువురి విమర్శ**



**బోనకల్,ఫిబ్రవరి 11,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీలో నర్సరీలోని వేప, చింత చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా, పంచాయతీ పాలకవర్గానికి తెలియకుండా సర్పంచ్ భర్త వాటిని బుధవారం తొలగించడం పలు విమర్శలకు తావిస్తుంది. గత పది సంవత్సరాల క్రితం అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని అప్పటి పాలకవర్గం గుర్తించి అట్టి భూమిని స్వాధీనపరచుకొని పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రభుత్వానికి ఆ భూమిని అప్పగించింది. అట్టి భూమిలో నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. నర్సరీలో మొక్కలు సాగు చేయటానికి వాటి పోషణ నిమిత్తం వెళ్లిన కూలీలు ఈ చెట్ల కిందనే సేద తీరేవారు. ఫారెస్ట్ చట్టం ప్రకారం చింత చెట్లను తొలగించడానికి వీల్లేదు. ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పచ్చదనం పెంపు కొరకు గ్రామాల్లో మొక్కలు నాటుతుంది. అంతేకాక పంచాయతీరాజ్ చట్ట ప్రకారం, ప్రభుత్వ నిబంధనల ఇంట్లో, పొలంలో చెట్లను తొలగించాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలి.ఇవేమీ లేకుండా నిబంధనలన్నీ తుంగలో తొక్కుతూ నూతన పాలకవర్గం ఏర్పాటైనప్పటినుండి సర్పంచ్ భర్త కాటేపల్లి శేఖర్ ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్నాడు.ఇదే క్రమంలో పంచాయతీ పాలకవర్గానికి తెలియకుండా రెండు చెట్లను అమ్మేశాడు.అంతేకాక గ్రామపంచాయతీ పాలకవర్గంలో తల దురుస్తూ మల్టీపర్పస్ వర్కర్లను, గ్రామపంచాయతీ వర్కర్లపై అజమాయిషి చేస్తున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.తక్షణమే అధికారులు స్పందించి చెట్లు నరికేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**చెట్ల నరికివేత పై గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ:**

ఇదే విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి డీ.శివశంకర్ ని వివరణ కోరగా చెట్లు నరికిన విషయం తనకు తెలియకుండా జరిగిందని,ఫారెస్ట్ అధికారులు ఫోన్ చేసిన తర్వాత తెలిసినట్లు తెలిపారు,ఇదే విషయాన్ని తనపై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు.

# పీడీఎస్ బియ్యం నాణ్యతపై కేంద్రాన్ని నిలదీసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 11(డిడి 9వార్త) బ్యూరో**

తెలంగాణలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ అవుతున్న బియ్యం నాణ్యతపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా పీడీఎస్ బియ్యం నాణ్యతపై ఫిర్యాదుల పరిస్థితి ఏమిటి? కేంద్ర సంస్థలు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) నిర్వహించిన తనిఖీల వివరాలేమిటి? నాణ్యతలో లోపాలు తలెత్తితే తీసుకున్న చర్యలేమిటి? సరఫరా వ్యవస్థ పర్యవేక్షణ, పారదర్శకత కోసం చేపట్టిన చర్యలేమిటి? అంటూ కేంద్రం ప్రబుత్వన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమగ్రంగా వివరణ కోరారు. ఈ ప్రశ్నకు స్పందించిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి తెలంగాణలో పీడీఎస్ బియ్యం నాణ్యతపై గత మూడేళ్లు, ప్రస్తుత సంవత్సరంలో ఒక్క ఫిర్యాదూ అందలేదని లోక్‌సభలో స్పష్టం చేశారు. తెలంగాణ డీసీపీ రాష్ట్రం కావడంతో, రాష్ట్ర ప్రభుత్వమే 100 శాతం నాణ్యత తనిఖీలు నిర్వహించి ధాన్యాలను కొనుగోలు చేసి, నిల్వ చేసి, కేంద్ర ప్రమాణాల ప్రకారం పీడీఎస్ ద్వారా పంపిణీ చేస్తోందని కేంద్ర మంత్రి వివరించారు. ఎఫ్‌సీఐ-రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త బృందాలు నిల్వ కేంద్రాల్లో నిర్వహించిన తనిఖీల్లో 2022-23లో 542, 2023-24లో 380, 2024-25లో 482, 2025-26లో (జనవరి వరకు) 268 తనిఖీలు జరిగాయని తెలిపారు. ఏ దశలోనూ మానవ వినియోగానికి అనర్హమైన ధాన్యం గుర్తించలేదన్నారు.



పీడీఎస్ వ్యవస్థలో నాణ్యత, పారదర్శకత పెంచేందుకు విజిలెన్స్ కమిటీలు, ఈ-పాస్ యంత్రాలు, ఆధార్ ఆధారిత పంపిణీ, ఆన్‌లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, 'మేరా రేషన్' యాప్ అమల్లో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. .వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లేవనెత్తిన ప్రశ్నతో పీడీఎస్ వ్యవస్థపై పార్లమెంట్ దృష్టి కేంద్రీకృతమైందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# యూరియా యాప్ వివాదం_ _ _

- అన్నం పెట్టే రైతన్నకు 'యాప్' కష్టాలు
- బిఆర్ఎస్,సీనియర్ నాయకులు: సుడి శ్రీనివాస్ రెడ్డి

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 11 (డిడి 9 వార్త) మండలం**

గోవిందరావుపేట మండల కేంద్రంలో (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో యూరియా సమస్యలపై,మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్‌తో పాటు పార్టీ నాయకులు రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.వారు మాట్లాడుతూ—యాసంగి సీజన్‌లో యూరియా కోసం రైతన్న యాప్‌ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు లేకపోయినా, ప్రస్తుతం 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్' కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

**మొబైల్ లింక్ లేకుంటే యూరియా లేదు**

పట్టాదార్ పాస్‌బుక్‌కు మొబైల్ నంబర్ లింక్ తప్పనిసరి చేయడంతో నిరక్షరాస్యులు, స్మార్ట్‌ఫోన్ లేని రైతులు యాప్ వినియోగించలేకపోతున్నారు. ఎరువుల దుకాణానికి వెళ్లినా యాప్‌లో బుకింగ్ లేకుండా బస్తాలు ఇవ్వలేమని చెప్పడంతో రైతులు తిరుగుబాటు వ్యక్తం చేస్తున్నారు.

**స్టాక్ ఉన్నా 'నో స్టాక్'**

కొన్ని దుకాణాల్లో యూరియా స్టాక్ ఉన్నప్పటికీ యాప్‌లో 'నో స్టాక్' చూపించడం రైతులకు మరింత ఇబ్బందిగా మారింది. పలుమార్లు ప్రయత్నించినా బుకింగ్ కాకపోవడం సాధారణమైందని రైతులు వాపోతున్నారు.



**సర్వర్ సమస్యలు – గంటల నిరీక్షణ**

బుక్ చేసుకుని దుకాణానికి వెళ్లినా సర్వర్ సమస్యలతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. "ఎవుసం పనులు పక్కన పెట్టుకుని పొద్దంతా ఫోన్ చేతిలో పట్టుకుని కూర్చున్నా ప్రయోజనం లేకపోతున్నది" అని రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

**కౌలు రైతుల పరిస్థితి మరింత దుర్భరము**

యాప్ నిబంధనల ప్రకారం భూమి యజమానులే యూరియా బుక్ చేయాల్సి రావడంతో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యజమానులు దూర ప్రాంతాల్లో ఉండటం వల్ల బుకింగ్ చేయించుకోవడం కష్టసాధ్యమవుతోంది. దీంతో కౌలు రైతులకు యూరియా అందని ద్రాక్షగా మారింది.

**నిబంధనలు సడలించాలని డిమాండ్**

నిరక్షరాస్యులు, ఆండ్రాయిడ్ ఫోన్ లేని రైతులు, కౌలు రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం గరిష్ఠంగా 60 శాతం మందికే పరిమితమవుతోందని టిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. వెంటనే నిబంధనలు సడలించి ప్రత్యామ్నాయ విధానం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నం పండించే రైతన్నకు యాప్ అడ్డంకిగా మారకూడదని, సాంకేతికత రైతుకు సహకరించాలి గానీ భారంగా మారకూడదని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్

**జనగామ ఫిబ్రవరి11(డిడి9) వార్త**

జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డాక్టర్ సయ్యద్ అమీన్ దంపతులు జనగాం లోని సెయింట్ మేరీస్ స్కూల్ లో తమ ఓటు హక్కు ను ఉపయోగించుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతోందని అన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుందని, అర్హులైన ప్రతి ఓటరు ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పిలుపునిచ్చారు.



# అధికారుల నిర్లక్ష్యానికి ఒక ప్రాణం బలి

- రహదారిపై 'మృత్యు' గుంత.. లారీ కింద పడి మహిళ దుర్మరణం
- లక్ష్మీనగరం-ములకపాడు జంక్షన్ వద్ద ప్రమాదం
- బైక్‌పై నుంచి జారి పడగానే మహిళపైకి దూసుకెళ్లిన సిమెంట్ లారీ
- గొల్లగూడెం గ్రామంలో తీరని విషాదం
- అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

**దుమ్ముగూడెం, ఫిబ్రవరి 11 (డిడి9 వార్త )**

భద్రాచలంచర్ల ప్రధాన రహదారి మరోసారి రక్తసిక్తమైంది. నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతున్న ఈ రోడ్డు బుధవారం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. గుంతలమయమైన రహదారిపై బైక్ అదుపు తప్పడం, అదే సమయంలో ఎదురుగా వచ్చిన లారీ రూపంలో మృత్యువు కబళించడంతో ఒక కుటుంబం కోలుకోలేని విషాదంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెళ్తే....స్థానికులు మరియు పోలీసుల కథనం ప్రకారం.. చర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన కొట్టెం కమల బుధవారం బైక్‌పై ప్రయాణిస్తున్నారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరంములకపాడు జంక్షన్ సమీపంలోకి రాగానే, ప్రధాన రహదారిపై ఉన్న ఒక పెద్ద గుంతలో బైక్ టైరు పడటంతో ఆమె అదుపు తప్పి కిందపడిపోయారు. సరిగ్గా అదే సమయంలో ఎదురుగా వస్తున్న సిమెంట్ లోడు లారీ ఆమెపై నుంచి దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన కమల అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కళ్లముందే జరిగిన ఈ దారుణాన్ని చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు.

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**



ఈ ప్రమాద ఘటనపై స్థానికులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం నుంచి చర్ల వరకు రోడ్డు మొత్తం అధ్వాన్నంగా తయారైందని, పెద్ద పెద్ద గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప ప్రతీ రోజు వందల సంఖ్యలో ఇసుక లారీలు, భారీ వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్తుండటం వల్ల సామాన్య ప్రయాణికులు వణికిపోతున్నారు. నిత్యం ప్రజాప్రతినిధుల పర్యటనలున్నా..: ఇదే దారిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఐటీడీఏ పీవో వంటి ఉన్నతాధికారులు రాకపోకలు సాగిస్తున్నా, రోడ్డు మరమ్మతులపై దృష్టి సారించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డి దీనికి తోడు పర్ణశాలకు వచ్చే భక్తులు, నిత్యం ప్రయాణించే ఆటోలు, ద్విచక్ర వాహనదారులు ఈ 'మృత్యు పాశాల' మధ్య ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న దుమ్ముగూడెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



# ఈజీఎస్ పనులను తనిఖీ చేసిన డిఆర్డిఓ బాలకిషన్


**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

భూపాలపల్లి మండలం లోని పెద్దాపూర్, సుబ్బక్క పల్లి, రామ్ నాయక్ తండ, మరియు గుర్రంపేట గ్రామంలోని పొట్టి కుంట లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్డిఓ బాలకిషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు కొలతల ప్రకారం పనిచేసి రోజువారి గరిష్ట కూలీ 307 రూపాయలు పొందాలని, అర్హులైన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని లబ్ది పొందాలని పేర్కొన్నారు, పనిచేస్తున్న కూలీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్, నీడ కోసం టెంట్, తాగునీటీ కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్‌లు గుర్రంపేట గ్రామ సర్పంచ్ కోడూరు రమేష్ గారు, ప్రభుత్వ అధికారులు ఏపీవో రావుల కిరణ్ , పిఓ ,టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పల్లా

**జనగామ, ఫిబ్రవరి 11(డిడి9): వార్త**

జనగామ పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల భాగంగా 5వ వార్డు లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా



ఆయన ప్రజలను కూడా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# పాలకుర్తిలో నిరుపయోగంగా మార్చురీ భవనం

**పాలకుర్తి ఫిబ్రవరి 11(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల కేంద్రంలో లక్షల రూపాయల ప్రజాధనంతో మార్చురీ భవనం నిర్మించారు అయితే నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఆ భవనాన్ని ఇప్పటివరకు ప్రజల వినియోగానికి అందించకుండా నిరుపయోగంగా ఉంచారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈ భవనం తాళాలు వేసి మూసివేయబడటంతో వివిధ ప్రమాదాలలో చనిపోయిన వ్యక్తుల మృతదేహాలను జనగాం మరియు వరంగల్ కు తరలించి భద్రపరిచి పోస్టుమార్టన్ చేయవలసి వస్తుంది అని స్థానిక ప్రజలు వాపోతున్నారు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని తక్షణమే మార్చురీ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## కార్మిక సమస్యలు పరిష్కరించాలని జిపి కార్మికుల సమ్మె నోటిస్...

**గోవిందరావుపేట ఫిబ్రవరి 11( డిడి 9 వార్త )**

మండలంలోని జిపి కార్మికుల సమస్యల పరిష్కరించాలని అఖిల భారత కార్మిక సంఘాల పిలుపుమేరకు గోవిందరావుపేట ఎంపీడీవో చిలువేరు వరుణ్ కుమార్ కు సమ్మె నోటీసు అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గోవిందరావుపేట మండల నాయకులు గరుగు ఐలయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులు హరిస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ గురువారం 12వ తారీకు ఉదయం గోవిందరావుపేట తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని కార్మికులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు తహరుద్దీన్, సంపత్ ఓదేలు అశోక్ రవి, సారమ్మ, రవి, రాజు వెంకటేశ్వర్లు ప్రశాంత్ సారయ్య పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు కొత్త మున్సిపాల్టీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 20 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 80.41 శాతం% పోలింగ్ నమోదైంది. 20 వార్డులలో మొత్తం 13,963 ఓటర్లలో 11,227 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 5,878 మంది మహిళల ఓటర్లు, 5,349 పురుష ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

**జనగామ ఫిబ్రవరి 11 (డిడి 9వార్త)**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించి,పోలింగ్ జరుగుతున్న తీరును,ఓటర్ల స్పందనను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని,పోలింగ్ సరళిని పరిశీలించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)గారు మరియు మున్సిపాలిటీ ఎన్నికల ప్రభారి దొంతి దేవేందర్ రెడ్డి ,పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగెందర్ రెడ్డి,ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల వెంకటరమణ గౌడ్ గార్లు, బిజెపి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం

**మంథని, ఫిబ్రవరి 12 (డిడి 9 వార్త):**



రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం, కరీంనగర్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ కార్పొరేటర్లు విజయం సాధించి పీఠాలను హస్తగతం చేసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలో సుల్తానాబాద్, మంథని, పెద్దపల్లి మున్సిపాలిటీలతో పాటు కరీంనగర్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ వంటి హామీలు అమలు అవుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు లభించిందని, ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ హవా కొనసాగుతోందని పేర్కొన్నారు. అన్ని స్థానాల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ బలోపేతం అయిందని, రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

ఈ సమావేశంలో కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, పేరాపల్లి సర్పంచ్ బొంగుని సదయ్య గౌడ్, గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు పిడుగు సది, గరిగంటి కృష్ణ, బొడ్డు రవి, పిడుగు కవిత, రాచకొండ రజిత, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, అడువాల చంద్రయ్య, నాయకులు పిడుగు శంకర్, మతిన్ ఖాన్ ఇక్బాల్, లల్లు, వడ్లకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న కల్వర్టులకు తక్షణమే మరమ్మతులు చేయాలి

**మంథని, ఫిబ్రవరి 11 (డిడి 9 వార్త):**

శిథిలావస్థకు చేరిన ఎస్సారెస్పీ కాలువపై ఉన్న కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలో రాజాపూర్ గ్రామానికి వెళ్లే రహదారిపై ఉన్న ఎస్సారెస్పీ కాలువ కల్వర్టును మంత్రి పరిశీలించారు. కల్వర్టు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారడంతో ఇటీవల కెనాల్‌లో పడి పలువురు గాయపడినట్లు స్థానికులు వివరించారు. ఈ విషయాన్ని గుండారం ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈఈ బలరామయ్యకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి, మరమ్మతులకు అయ్యే ఖర్చు అంచనాలు వెంటనే సిద్ధం చేసి నివేదిక పంపించాలని సూచించారు. అలాగే రాజాపూర్ వద్ద, గుండారం రిజర్వాయర్ దారిలోని శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద కాలువపై ఉన్న కల్వర్టు, రాజేంద్రనగర్ ఐకెపి సెంటర్ సమీపంలోని కల్వర్టు కూడా పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారినట్లు గుర్తించారు. వీటికి సంబంధించి తక్షణమే ఇస్టిమేట్లు సిద్ధం చేసి పంపించాలని ఆదేశించారు.



పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి సూచించారు. ఆయన వెంట కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, గుండారం మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, అడబాల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణమూర్తి, పిడుగు శంకర్, ఎల్ఐసి సదయ్య, వడ్లకొండ శంకర్, ఆకుల రాజయ్య, సయ్యద్ ఇగ్మాల్, వి ఎస్ ఎస్ రాజేష్, నగునూరి నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెతో కార్మిక ఐక్యతను చాటాలి

- **సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి పిలుపు**
- **భద్రాచలంలో అఖిలపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం**




**భద్రాచలం, ఫిబ్రవరి 11 డిడి9 వార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నేడు (గురువారం) జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. హక్కులను కాలరాస్తున్న మోదీ సర్కార్పి కాగో వీరోచిత పోరాట ఫలితంగా ప్రాణత్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ప్రధాని మోదీ తుంగలో తొక్కి, 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని నర్సారెడ్డి దుయ్యబట్టారు. కార్మిక చట్టాల స్థానంలో కొత్త కోడ్లను తీసుకువచ్చి హక్కులను హరిస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను వంచిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే అన్ని సంఘాలు ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమ్మెలో భాగంగా గురువారం ఉదయం 9:30 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి కార్మిక మహా ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో భవన నిర్మాణ, గ్రామపంచాయతీ, షాప్ గుమస్తా, ఫుట్‌పాత్ వర్కర్లు, స్కీమ్ వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న తీరుకు నిరసనగా వ్యవసాయ కార్మికులు కూడా తరలిరావాలని పిలుపునిచ్చారు.

సిఐటియు సీనియర్ నాయకులు నకిరేకంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎర్రంశెట్టి వెంకట రామారావు, కొలగాని రమేష్, అంబోజి రత్నం, ఏఐటీయూసీ నాయకులు సాధనపల్లి సతీష్, ఏడుకొండలు, ప్రజాపంథా మాస్‌లైన్ నాయకులు కచ్చేలా కల్పన, మునిగేల శివప్రసాద్, వీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు ప్రేమ్ కుమార్, ఐఎఫ్టీయూసీ నాయకులు సింగు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల వేళ డబ్బు, చీరలు, మద్యం పంపిణీ ఆరోపణలు

**మంథని, ఫిబ్రవరి 11 (డిడి 9 వార్త)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంథని, గోదావరిఖని మున్సిపల్ పరిధిలో ఓటర్లకు డబ్బు, చీరలు, మద్యం పంపిణీ జోరుగా సాగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో ఓటుకు రూ.4,000 నుంచి రూ.6,000 వరకు నగదు పంపిణీ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మహిళా ఓటర్లకు చీరలు, పురుషులకు మద్యం బాటిళ్లు పంపిణీ చేసిన ఘటనలు పలు వార్డుల్లో చోటుచేసుకున్నాయని సమాచారం. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పౌరసంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ విషయమై ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. నగదు, బహుమతుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలంటే ఇలాంటి ప్రలోభాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజాసంఘాలు అభిప్రాయపడుతున్నాయి.



# కార్మికుల హక్కులని కాల రాయొద్దు...

- **కార్మిక దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెకు మద్దతు. గోండ్వాన సంక్షేమ పరిషత్..**

**ఫిబ్రవరి 11 డిడి9 వార్త వెంకటాపురం.**

కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం సరైన పద్ధతి కాదని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి విమర్శించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని వారి హక్కులను కోల్పోయే విధంగా చట్టాలను రూపొందిస్తూ,కార్మికులకు కేంద్రం తీరని అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ కొత్త చట్టాలను రూపొందిస్తూ దుర్మార్గమైన ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవరిస్తుందని ఎద్దేవా చేశారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా గంట పని వ్యవధి పెంచడం సరైన పద్ధతి కాదని అన్నారు. 12 న జరగబోయే కార్మిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు గొండ్వాన సంక్షేమ పరిషత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ప్రకటించారు.



# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- **కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**
- **ప్రపంచంలోనే మేటి నగరాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు**
- **2047 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యం**
- **మధిర లో ఓటు వేసిన అనంతరం మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**మధిర,ఫిబ్రవరి 11,(డీడీ9 వార్త):**

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాస్వామ్య పండుగ లో విజ్ఞులైన తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం మధిర పట్టణంలోని తొమ్మిదవ వార్డులో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రపంచీకరణ తరువాత గ్రామాలు పట్టణాలుగా రూపాంతరం చెందుతున్నాయనీ,ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా రాష్ట్రాన్ని తీర్చిదిదెందుకు క్యూర్ ఫ్యూర్, రేర్ కోర్ అర్బన్, ఫెరి అర్బన్, రూరల్ అగ్రి కల్చర్ ఎకానమీ విభాగాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని తెలిపారు. మిశ్రమలు విద్య వైద్యం మౌలిక వసతుల మేలు కలయిక ఈ ప్రణాళికలో ఉంటుందని తెలిపారు. ఎయిర్ ఇండెక్స్ సూచిక 250 దాటుతుంది ఢిల్లీ కలకత్తా వంటి నగరాల్లో నివసించడమే కష్టం అవుతుంది ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గాలి నాణ్యతను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్లలో ఆదాయం కోల్పోతున్నప్పటికీ బ్యాటరీ వివాహనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.పట్టణాల్లో మురుగునీటిని శుభ్రం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఎస్టిపిలను నిర్మాణం చేస్తున్నామన్నారు. చెరువులను ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించి పార్కులు, చెరువులను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఉత్పత్తికి ప్రధానమైన విద్యుత్తు సరఫరాలో రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, పేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ₹200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, గ్రామీణ ప్రాంతాల యువత పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోని ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ పొందేందుకు అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల్లో దేశంలోని ప్రముఖ లెక్చరర్ల ద్వారా శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. స్కిల్స్ ఉంటేనే ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లభిస్తాయి అందుకే నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు నెలకొల్పామని తెలిపారు. పేద బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో నిర్మిస్తున్నామని అన్నారు.ఇల్లు లేని పేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో మేక మృతి

**మంథని, ఫిబ్రవరి 11 (డిడి 9 వార్త):**



మంథని మండలం నాగేపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో మేక మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గంగుల రమేష్‌కు చెందిన మేక బుధవారం ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన దబ్బేట సుధాకర్ ఇంటి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ సరైన రక్షణ చర్యలు లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# మండల పరిషత్ పాఠశాలను పరిశీలించిన సర్పంచ్...

**ఫిబ్రవరి 11 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ దర్ర రమ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను మీకు మధ్యాహ్న భోజనం ఎలాగా అందుతుందని, గుడ్లు ఏ ఏ రోజు పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సోమ,బుధ,గురు వారాలలో తమకు గుడ్లు పెడుతున్నారని తెలియజేశారు. తదుపరి స్కూలు పిల్లలతో కలిసి ఆమె మధ్యాహ్నం భోజనం చేశారు. పిల్లలకు మంచి విద్యతోపాటు, నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సురేష్, పాఠశాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# లక్కారం లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహణ

**మంథని, ఫిబ్రవరి 11 (డిడి 9 వార్త):**

మంథని మండలం లక్కారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ బేగంపేట్ ఎక్స్ రోడ్ బ్రాంచ్ మేనేజర్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లావాదేవీలలో జాగ్రత్తలు, ప్రతి ఖాతాదారుడు ఆధార్ లింక్ చేయించుకోవడం, పాన్ కార్డు తప్పనిసరి చేసుకోవడం, వివిధ రకాల బీమా పథకాల గురించి ప్రజలకు వివరించారు. డిజిటల్ లావాదేవీల ప్రయోజనాలు మరియు మోసాల నివారణపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లూరి రాజ్‌కుమార్, బ్యాంకు సిబ్బంది సదానందం, అశోక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రెండో సాధారణ ఎన్నికలు – 76.76%పోలింగ్ నమోదు

**మంథని, ఫిబ్రవరి 11 (డిడి 9 వార్త):**

2వ సాధారణ ఎన్నికలు-2026 సందర్భంగా నిర్వహించిన పోలింగ్‌లో మొత్తం 76.76 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 11,056 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం పురుషులు 5,393 మంది, మహిళలు 5,663 మంది ఓటు వేశారు. ఇతర వర్గానికి చెందిన ఓటర్లు ఎవరూ నమోదు కాలేదు. మహిళా ఓటర్లు పురుషుల కంటే అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. శాంతియుత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు.

# చెరువు కట్టపై యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య

**మంగపేట, ఫిబ్రవరి 11డిడి 9వార్త**

మంగపేట గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కుమారుడు అయ్యప్ప (వయస్సు సుమారు 2530) కమలాపురం గ్రామం ఆర్చిహెచ్ కాలనీ చెరువు కట్టపై ఉరివేసుకుని మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం, అయ్యప్ప కొద్దిసేపటి క్రితం చెరువు కట్ట సమీపంలోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనను గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కుటుంబ సమస్యలేనా లేదా ఇతర కారణాలా అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఈ ఘటనతో మంగపేట, కమలాపురం ప్రాంతాల్లో విషాద వాతావరణం నెలకొంది.



# ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెకు మా మద్దతు ఉంటుంది --- సి పి ఐ

**మణుగూరు. ఫిబ్రవరి 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. ఈ నెల 12వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ తెలిపారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చడం వల్ల కార్మికుల హక్కులు దెబ్బ తింటున్నాయని ఆయన విమర్శించారు. ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


గురువారం నాడు జరగబోయే దేశ వ్యాప్త బందు ను జయప్రదం చేయడానికి కార్మికులు,పార్టీ, మరియు ప్రజాసంఘాల నాయకులు,మేధావులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 9.30 గంటలకు మణుగూరు లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సమావేశం కావాలని ఆయన కోరారు.




# అశ్వరావుపేట లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**అశ్వరావుపేట:ఫిబ్రవరి11 (డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు అశ్వరావుపేట పోలీస్ సమక్షంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పతి కేంద్రంలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి ఓటర్లను పతి కేంద్రంలో భద్రతా లోపం లేకుండా ఓటు హక్కు వినియోగించుకున్న అశ్వరావుపేట ప్రజలు. అశ్వరావుపేట మున్సిపాలిటీలో పోలింగ్ ముగిసే సమయానికి 76.20% పోలింగ్ నమోదు అయినదని మొత్తం 16,850 ఓట్లు ఉండగా 12849 ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా 4వ వార్డులో 89.54% పోలింగ్ అవ్వగా అత్యల్పంగా 12వ వార్డులో 66.43% ఓట్లు పోలయ్యాయి అని అధికారులు తెలియజేసినారు. పోలింగ్ కేంద్రాలకు భారీ స్థాయిలో ఓటర్లు వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణ పరిధిలో ఎటువంటి సంఘటనలు జరగకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తానికి ఇరు పార్టీలు వారి బలబలాలు చూపిచ్చుకునే దశలో ఓటర్ల ను ప్రసన్నం చేసుకున్నారు.


(To be Generated through Te-poll and sent on 11.02.2026)

Name of the District:Bhadradri Kothagudem

No. of ULBs : 03 Date : 11.02.206

Total No. of Wards : 106

| Sl. No. | Name of the District | Name of the ULB | No of Wards | No.of polling Stations | Total No.of Voters | | | | 9.00AM | | 11.00AM (Cumulative) | | 1.00PM (Cumulative) | | 3.00PM (Cumulative) | | 5.00PM (Cumulative) | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | Male | Female | Others | TOTAL | No.of votes polled | % of Polled Votes | No.of votes polled | % of Polled Votes | No.of votes polled | % of Polled Votes | No.of votes polled | % of Polled Votes | No.of votes polled | % of Polled Votes |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 1 | Bhadradri Kothagudem | Aswaraopeta | 22 | 35 | 8085 | 8761 | 4 | 16850 | 3520 | 20.89 | 7613 | 45.18 | 10432 | 61.91 | 11923 | 70.76 | 12839 | 76.20 |
| 2 | Bhadradri Kothagudem | Kothagudem | 60 | 201 | 64431 | 70314 | 30 | 134775 | 13341 | 9.90 | 38362 | 28.46 | 72077 | 53.48 | 89370 | 66.31 | 99992 | 74.19 |
| 3 | Bhadradri Kothagudem | Yellandu | 24 | 52 | 16222 | 17497 | 4 | 33723 | 2723 | 8.07 | 8323 | 24.68 | 15007 | 44.5 | 19515 | 57.87 | 23079 | 68.44 |
| | Total | | 106 | 288 | 88738 | 96572 | 38 | 185348 | 19584 | 10.57 | 54298 | 29.30 | 97516 | 52.61 | 120808 | 65.18 | 135910 | 73.33 |

Addl.Collector (LBs)

మరి 13వ తారీఖున బల ప్రదర్శనలో ఎవరు ముందుంటారో తొలిసారి అశ్వరావుపేట మున్సిపాలిటీలో జెండా ఎగరేస్తారో అని అందరూ ఎదురుచూస్తున్నారు. గంట గంటకు ఓటింగ్ సరళి తెలియజేస్తున్న పట్టిక. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినారు వారికి పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలియజేసినారు.

# పుష్కర ముస్తాబుకు అడుగులు.. భద్రాద్రి వద్ద క్షేత్రస్థాయి పరిశీలన

**భద్రాచలం, ఫిబ్రవరి 11 డిడి9 వార్త**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో, 2027 జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం అప్పుడే కసరత్తు ప్రారంభించింది. పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా, గోదావరి తీరాన శాశ్వత ప్రాతిపదికన చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించారు. బుధవారం భద్రాచలం గోదావరి కరకట్ట వద్ద ఆర్.డబ్ల్యూ.ఎస్ (RWS) ఎస్.ఈ, ఈ.ఈ, మరియు డి.ఈ లతో కలిసి స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ దొర క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్నానఘట్టాల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్యం మరియు భక్తుల వసతులపై అధికారులతో కలిసి చర్చించారు. పుష్కరాలకు ఇంకా సమయం ఉన్న పుటికీ, పనుల నాణ్యత మరియు గడువును దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నివేదికలు సిద్ధం చేస్తున్నారు. కరకట్ట సుందరీకరణ లో భాగంగా గోదావరి తీరం వెంట కరకట్టను పటిష్టం చేయడంతో పాటు, యాత్రికులను ఆకట్టుకునేలా సుందరీకరణ పనులు చేపట్టే అవకాశం ఉంది. ఆర్.డబ్ల్యూ.ఎస్ ఉన్నతాధికారులు ప్రతి ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వానికి నివేదించనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహోత్తర ఘట్టాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనే మా ప్రథమ ప్రాధాన్యత"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






# కార్మిక హక్కుల కోసం రేపు సార్వత్రిక సమ్మె

**భద్రాచలం, ఫిబ్రవరి 11 (డిడి9 వార్త)**

దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రేపు నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భద్రాచలం ఏఐటియుసి, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యత చాటాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి పట్టణ నాయకులు గుంజ ఏడుకొండలు, నారపొంగు ఏసు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మిక హక్కులను బలహీనపరిచే బిల్లులు ప్రవేశపెట్టడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై ప్రతిపక్షాలు కూడా గట్టిగా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. భవిష్యత్తులో కార్మిక హక్కులను తగ్గించేలా, ప్రైవేటీకరణకు దారితీసే విధానాలను అమలు చేయాలని ప్రయత్నిస్తే కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఐక్యంగా పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతాయని హెచ్చరించారు. రేపటి సార్వత్రిక సమ్మెలో ఏఐటియుసి, సిపిఐ శ్రేణులు విస్తృతంగా పాల్గొని కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.